# గుణపాఠం

కథకుడు: వినోద్ బాబు

గతసంచిక తరువాయి

గబగబా చీటీని చింపేసి, ఆముక్కల్ని కోపం తీర గట్టిగా నలిపేసి కిటికీలోనుండి పైకి గిరాటు చేసేసేను. త్వరగా వెళ్ళి అద్దంముందు నిల్చుని, నాముఖాన్ని చూచుకున్నాను. కండ్లలో జేగురు రంగుబుకింది—అధరం అదరుతుంది. రెప్పలు బెదరుతున్నయి—నాసికాపుటాలు ఉద్రేకపూరితంగా నున్నాయి.

నాముఖం నాకే భయాన్ని కలిగిస్తూంది. ఆశ్చర్యంతో ఒక్కసారిగా ''ఏమిటీ'' అని ఓచిన్న కేక వేసాను. చిట్టికి ఎలావినిపించిందో ఏమనుకున్నాదోగాని—''అమ్మా!'' అని ఏడ్పు మొదలు పెట్టింది. ఆఏడ్పుతో ఒక్కసారి నాలోని దుఃఖమంతా నన్ను క్రమ్మి పైకి వెలువడింది. చిట్టిని హృదయానికి హత్తుకుని, క్రిందకూర్చుని సావధానంగా నాలోని దుఃఖమంతట్నీ కక్కేసేను.

ఓ పదినిముషాలు గడచేయి. నాలోని దుఃఖం exhaust ఐపోయింది. హృదయం కొంచం తేలికైంది. సావధానంగా ఏడుస్తున్నప్పుడే ఆమబ్బులో ఏదో మెరపు మెరసింది. ఆ మెరపును జ్ఞప్తికి తెచ్చుకుని దానిగురించి ఆలోచించడం మొదలెట్టా.

ఓ దృఢనిశ్చయానికి వచ్చేసేను. ఆరాత్రే ఆమంత్రాన్ని ధైర్యంగా ప్రయోగించవలసుంది. జరగనున్న తమాషా చూడాలి. ఆ దెబ్బతో వారికి మంచి గుణపాఠం చెప్పినట్టుంటుంది. రాను రాను నాకే సిగ్గయింది—ఎందుకంతగా ఏడ్చేను ఈపాటి స్వల్పవిషయానికి. స్త్రీలకు తల్చుకోగానే వెలువడే ఓ spring ఈ దుఃఖం. ఇంతకు నేను నాస్త్రీత్వంకి ఓడిపోకతప్పిందికాదు. ఇప్పుడు మాత్రం కర్తవ్యం ఆలోచించి, ధైర్యంగా వర్తించాలి.

అతిసులభంగా నాముఖలక్షణాలను మొదటి స్వరూపాన్ని దాల్చేటట్లు చేసేను. ఆసాయంత్రం, మునుపటిలాగే సరదాగా వాళ్ళతో తిరుగుతూ మాట్లాడుతూ మెలగేను. నేను వారిని అనుమానించగలిగినట్టుగా, నన్ను వారు అనుమానించలేకపోయేరు. నా అమాయకత్వాన్ని చూచి, చీర చరగులోనో, జుబ్బా కాలరులోనో ముసిముసిగా నవ్వుకొనేవారు. వాళ్లు పొరబడి తమ్ముతాము మోసగించుకొంటూ నవ్వుకొనేవారు. నేను మాత్రం వారిని తెలుసుకోగలిగి దృఢంగా వారిని మోసగిస్తూ నామనస్సులో నేను పరిహసించేదాన్ని. ఒకర్ని ఒకరం వింతఅద్దాలతో చూచుకునేవాళ్ళం. వా[illegible] చూపులోని భావం నాకు అవగాహన అయేది కాని



'వనరాణి' లో బ్రిజరాణి

నా చూపుల్లోని అర్థం వారు బోధపర్చుకోలేక తప్పుగా అభిప్రాయపడేవారు.

కొంతకాలం గడిచింది—

గోడనున్న గడియారం పదకొండు గంటల్ని కొట్టేసింది. నాలోని ఉత్సాహం ఎక్కువౌతున్నాది. మరికొంతసేపు గడచింది. టంగున అరగంట కొట్టింది. నాలో నేనే హెచ్చరించుకున్నాను. మెల్లిగాలేచి నించున్నా. గదంతా అంధకారమయమైయుంది. చెల్లి మేలుకొనుందేమో నని అనుమానంకలిగి bed light వేసే కాంతిలో అందమైన చెల్లిముఖం ఆవుపిస్తోంది. ఆమె నిద్ర వినవస్తూంది తాపీగా. లైటును ఆర్పేసి గదినిపీడి గదితలుపులకు వెలుపల గొళ్ళెంపెట్టేసి హాలులోకి జారుకున్నాను. హాలులో ఓచిన్నబల్లపై వెలుగుతూంది ఓ లైటు. వెళ్లి main switch off చేసేసేను. అంతటా కఠిన చీకటి ఆవరించింది. మెల్లగా తడుముకుంటూ ఆయన ఉన్న గదిలోకెళ్లేను.

చీకట్లో నేను గదిలో అడుగుపెట్టిన చప్పుడు విని అతను నేనే మాచెల్లిననుకుని "కల్యాణీ! ఒచ్చావా" అని తడబడుతూ అన్నారు. "ఉ" అని నసిగి ముందుకు వ.రి రెండడుగులు వేసేను. మంచం దిగి అతను వచ్చి నన్ను ఒక్కసారిగా బిగువుగా పట్టుకుని వెళ్లి- ఇద్దరం మంచంమీద వ్రాలేం. ఏదో అతను నాతో మాట్లాడేస్తున్నారు. మధ్యమధ్యన ఏవో కొంటిగా ప్రణయంపు ప్రశ్నలు వేస్తున్నారు. నేనుమాత్రం అతను నాగొంతుక ఎక్కడ పట్టారో అన్న భయంచేత "ఉ, ఆ" అని మాత్రమే జవాబిస్తున్నాను.

(సశేషము)




అందం! అందం!! అందం!!!

ఎలా గొస్తుంది?

కేశరీన్ వాడితే.....

అందం! ఆనందం!!

నగలు పెట్టుకుంటే అందంరాదు. మంచి చీరలుకడితే అందంరాదు. మరెలాగొస్తుంది అందం? భగవంతుడిచ్చిన కురులే అందాన్నిస్తాయి. ఆనందాన్నిస్తాయి.

అంతేకాని తల వెంట్రుకలు చిన్నవి అయివుండి, సంబరంపెట్టి జడవేస్తే అందంరాదు. కేశములు అభివృద్ధి అవడానికీ మార్గం చూడాలి. అందంతో మురియాలి!

అందుకే కేశములకు కలుగు యెటువంటి లోపమైనా పోగొట్టే "కేశరీన్" టానిక్ హేరాయిలు వాడాలి. అమూల్యమైన అందం తెచ్చుకొని ఆనందించాలి.

సీసా వెల 0-12-0 అణాలు. అన్ని షాపులలో దొరకును.

వివరములకు :—

విక్టోరియా డిపో, నార్తుమాడా స్ట్రీట్, మైలాపూరు, మద్రాసు.